
# విరుగుడు మందు

డా॥ కె. రవీంద్రబాబు




"గురూ జీ నారాయణసింగ్ అవతలి గ్రూప్‌లో చేరుతున్నాడు. మనకు ఈ రోజు జరగబోయే కౌన్సిల్ మీటింగులో మెజారిటీ ఉండదు. బిల్లు పాస్ చేయటానికి వీలు కాదు. మీరు ఎలా అయినా సింగ్‌ని టాకిల్ చేయాలి. అవతలి వాళ్ళు అయిదువేల దాకా ముట్టజెపుతా మన్నారట. మొన్న వా డేదో ఉద్యోగానికి సిఫారసు చేస్తే మీరు మాట్లాడలేదట. అప్పటినుంచి కోపంగా ఉన్నా డంటున్నారు. అతని సిఫారసు ప్రకారం ఉద్యోగం ఇస్తానని కబురు చేయండి" అన్నాడు రాజకీయాల్లో నాకు శిష్యుడు శేషగిరి.

"మునిసిపల్ హైస్కూల్‌లో టీచరు పోస్టు నా మేనల్లుడి కివ్వండి అంటూ నారాయణసింగ్ మొన్న నా దగ్గరకు వచ్చాడు. తీరా విచారిస్తే అతడు చెప్పిన వ్యక్తికి క్వాలిఫికేషన్ తక్కువ. వయసు ఎక్కువ. అనుభవం లేదు. వెల్లని రూపాయలా చాలా కాలం నుంచీ ఉన్నాడు ఉద్యోగం లేకుండా. అతను ట్రెయినింగ్ సర్టిఫికెట్ ఎలా సంపాదించాడో అర్థం కాలేదు. పైగా అతను నారాయణసింగ్‌కు మేనల్లుడు కాదు—అసలు బంధువు కూడా కాదు. అందువల్ల టీచరుగా అతని కెపాసిటీ ఏమిటో క్లాసులో పాఠం చెప్పించి చూచి ఫరవాలేదనుకుంటే అలాగే ఇద్దాంలే" అన్నాను.

నే నిచ్చిన సమాధానం నారాయణసింగ్‌కు నచ్చి నట్లు లేదని అతని ముఖం చెబుతూంది. ముఖం మనసుకు దర్పణం అన్నారు. అప్పుడే అనుకున్నాను వాడేదో కీడు తలపెడతాడని. ఇవాళ శేషగిరి చెప్పిన విషయం నన్నేమీ ఆశ్చర్యపరచలేదు.

అందరూ అనుకున్నట్లు మునిసిపల్ చైర్మన్ అంటే అందలం మీద ఎక్కి తాపీగా దర్బారు సాగించటంలా ఉండదు. ముళ్ళ కిరీటం తగిలించు కొని అంపశయ్య మీద పడుకున్నట్లు ఉంటుంది. ముఖ్యంగా నా బోటివారికి— నారాయణసింగ్ చెప్పి నట్లు చేస్తే అర్హత లేని వాడికి ఉద్యోగం ఇచ్చినట్లు అవుతుంది. భావితరాలను తీర్చి దిద్దే బాధ్యతా యుతమైన పదవిలో అసమర్థుని కూర్చోపెడితే ఎలా? ఒక వేళ నేను ఈ విషయంలో అతను చెప్పి నట్లు చేస్తే మళ్ళీ ఇంకొకటి ఇంకోటి ఇలాంటివే రికమెండేషన్లు తెచ్చి వేధించుతాడు.

"ఏమయితే అది అయింది. నేను మాత్రం బ్లాక్‌మెయిల్‌కి లొంగను. రాజీనామా పత్రం జేబులో ఉంచుకొని కౌన్సిల్ మీటింగ్‌కు వెళతాను. తుమ్మితే వూడే ముక్కు ఎంతకాలం నిలుస్తుంది!" అన్నాను.

శేషగిరి ముఖం వెలాతెలా పోయింది. ఏదో చెప్ప బోయి, ధైర్యం చాలక మిన్నకుండిపోయాడు. ఆ రోజే మునిసిపల్ బడ్జెట్ పాస్ చేయాలి. సమ యం చూసి నారాయణసింగ్ కసి తీర్చుకోబోతు న్నాడు. నా పేరు చెప్పుకొని గెలిచి అవతలి పక్షంలో చేరుతున్న వాళ్ళలో నారాయణసింగ్ మొదటివాడేమీ కాదు. బహుశా ఆఖరి వాడేమో. పదవీ వ్యామోహం అనే శవపేటికకు కొట్టబోతున్న ఆఖరి మేకు నారాయణసింగ్!

• • • •

లాయర్‌గా ప్రాక్టీసు పెట్టిన దగ్గర నుండి ఫీజు తీసుకోకుండా బీదా సాదా అని కనికరం చూపినా, చేతనైన సంఘ సేవ చేసినా, రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటూ వస్తున్న నాకు త్వరలోనే మా టౌన్‌లో మంచి పేరు వచ్చింది. రాజకీయపరంగా ఒక బలమైన వర్గమూ ఏర్పడ్డది. మొన్న మునిసిపల్ ఎలక్షన్‌లో నా పేరు చెప్పుకొని మా వర్గం వారు ఎక్కువ వార్డులలో గెలిచారు. చైర్మనుగా ఉండను అని చెపుతున్నా వినకుండా బలవంతంగా నన్ను తీసుకొని వచ్చి చైర్మన్ చేశారు. కప్పలతక్కెడ రాజకీయాలలో దిగకుండా ఉన్నా పోయేది. దిగినాక గాని సాధక బాధకాలు తెలిసి రావు. సరే. అయిపోయిన దానికి అనుకొని ప్రయోజనం లేదు. రాజీనామా పత్రం తీసుకొని కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్ళాను. కౌన్సిల్ హాలు చుట్టూ అనేక వందల మంది జనం! ఎందుకు అంతమంది పోగయ్యారో అర్థం కాలేదు! బహుశా నేను రాజీనామా ఇచ్చాక అవతలి వర్గం వారు విజయోత్సాహంతో వెళ్ళటానికి ముందు ఏర్పాటు చేసుకుంటున్నారు కాబోలు!

నా మనసు అప్రయత్నంగా నా బాల్య స్మృతుల లోకి మళ్ళింది.

మా తాతయ్య గారింటికి వేసవి సెలవులకు వెళ్ళినప్పుడు పక్కింటాయన, మాకు దూరబ్బంధువు అయిన రామయ్యగారు నన్ను దగ్గర కూర్చోపెట్టుకొని ''రవీ, నువ్వు నెపోలియన్ అంతటి వాడివి కావాలి. నెపోలియన్ నీలానే చిన్నప్పుడు బిడియపడుతూ ఉండేవాడు. పెద్దవాడు అయాక మహా సామ్రాజ్యానికి చక్రవర్తి అయ్యాడు'' అంటూ ఉండేవాడు, గుబురు మీసాలలోంచి నిండుగా నవ్వుతూ. అక్షరంముక్కరాని నిశానిదారుడు అయిన రామయ్యతాత నెపోలియన్ గురించి చెప్పే మాటలు కర్ణాకర్ణిగా విన్నవే అయి ఉండాలి. సహజ స్వభావమైన బిడియం వలన ఎక్కడో ఒక మూల కూర్చొని చదువుకుంటూ ఉండే నన్ను రామయ్య తాత ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవాడు. ఆయన అప్పుడు అన్న మాటలు నా జీవిత గమనాన్ని మార్చివేయ గలవని వూహించుకోలేక పోయేవాడిని. కానీ తర్వాత నాకు ఎప్పుడూ కష్టసుఖాల్లో, బాధల్లో, సంతోషంలో ఆ మాటలే రింగు రింగు మని చెవుల్లో రొద పెడుతున్నట్లు గుర్తు వస్తూ ఉండేవి. తార్కికంగా ఆలోచిస్తే రామయ్య తాతకు నేనేమీ దగ్గర బంధువు కాను. కనబడగానే ఆకర్షించే రూపమూ, చలాకీతనమూ నాలో లేవు. మరి నేనంటే రామయ్య తాతకెందుకంత ఆప్యాయతా, ప్రేమా? ఆయన పిల్లలందరిని నా లాగే పలకరించేవాడా? లేదే? మరి నన్ను ఎందుకు అలా గారాం చేసి నెత్తిన పెట్టుకునేవాడు? కాలజ్ఞానం తెలిసిన యోగిలానే కనబడేవాడు రామయ్య తాత నాకు ఆ రోజులలో. నాకు తెలియకుండానే నేను నెపోలియన్ గురించి తెలుసుకోవటం మొదలెట్టాను.

అంతులేని ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, అనితర సాధ్యమైన కార్యదీక్షకు పట్టుదల తోడయితే పొట్టివాడయినా, అంద వికారయినా, అమిత ప్రజ్ఞాశాలి కాకపోయినా, సామాన్య సైనికునిగా జీవితం మొదలెట్టి సువిశాల మహా సామ్రాజ్యాధినేత కావచ్చనే సత్యం నెపోలియన్ జీవితం నేర్పుతుంది.

తాతగారి వూరినుంచి వచ్చిన దగ్గర నుండి ఎందుకనో నాకు చదువుమీద శ్రద్ధ పెరిగింది. అంతకుముందు పరీక్షలలో అత్తెసరు మార్కులతో పాస్ అవుతూ వస్తున్న నాకు ఆ ఏడు క్వార్టర్లీ పరీక్షల్లో అన్ని సబ్జెక్టులలోనూ ఫస్టు మార్కులు వచ్చాయి. అక్కడ నుండి నేను చదువు పూర్తి చేసేంత వరకు నాకు ఎప్పుడూ మంచి మార్కులే వచ్చాయి. తర్వాత వ్యాస రచన పోటీలు పెట్టారు. అందులోనూ ప్రైజు నాదే. అన్నిటికన్నా ఆశ్చర్యం— ఎవరయినా పలకరిస్తే సమాధానం చెప్పటానికి బిడియపడే నేను వక్తృత్వ పోటీలో పాల్గొని ఫస్టు ప్రైజు తెచ్చుకోవటమే కాకుండా అందరి అభినందనలూ పొందాను. అప్పటి నుండి వెనుదిరిగి చూడటం అన్నది లేకుండా అన్ని విషయాలలోనూ ముందు ఉంటూ బి. ఎ., బి. ఎల్. పాసయ్యాను. బి. ఎ. లో యూనివర్సిటీ ఫస్టు వచ్చిన నాకు బి. ఎల్. లో కూడా ఫస్టు వస్తుం దనుకున్నా రంతా! కానీ

సరిక్రొత్త శక్తి యవ్వనమునకు
సంప్రదించండి



నరముల బలహీనత, గుప్త రోగములు, చర్మ వ్యాధులు, మొలలు, సెక్స్ బలహీనతలకు ఉత్తమ చికిత్స చేయబడును. సంపూర్ణ ఆరోగ్యము సుఖ దాంపత్య జీవితమునకు పెండ్లి ముందు పెండ్లి తర్వాత సంప్రదించండి.

**Dr. Z. H. ROY (Govt. Regd.)**
**Dr. K. KESAVA RAO**
**(Ayurveda Praveena)**

ఆసియా క్లినిక్
సంధ్యాటాకీసు ఎదుట, R.T.C. X ROADS
హైద్రాబాద్-500 020 (ఆం. ప్ర.)
బ్రాంచి : నటరాజ్ టాకీస్ ఎదుట,
నిజామాబాద్.

మీ ప్రియమైన వారికి అతి విలువైన కానుక
యద్దనపూడి సులోచనారాణి
తాజా సెంటిమెంటల్ నవల
అనురాగ గంగ



వెల 16 రూ. మాత్రమే!
పోస్టులో తెప్పించుకోవాలంటే - రూ. 8/= M.O. చేస్తే మిగతా రూ. 8/=లకే వి.పి. పెట్టి పంపిస్తాము.
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003

బి. ఎ. లో ఫస్టు రావడం వేరు. కొన్ని వేలమందిలో ఎవరి పేపరో ఏమో తెలియకుండా దిద్దుతారు కనుక ఫస్టు వచ్చాను. బి. ఎల్. పరీక్షలు అలా కాదు. ఉన్న కొద్ది మంది ప్రొఫెసర్‌కు తెలుసు. ఆయన ఇష్టం లేకుండా ఎవరూ పాస్‌కారు. ప్రొఫెసర్ వెంట పడి తిరిగే కాకారాయుళ్ళు ఉండగా, నా బోటి వారికి ఫస్ట్ రాంక్ రావటానికి వీలులేదు. అలాగే జరిగింది కూడాను!

బి. ఎల్. పట్టా చేతికి రాగానే మా టౌన్‌లో కూర్మావతారంగారి దగ్గర జూనియర్‌గా చేరాను. కూర్మావతారంగారు అప్పట్లో లీడింగ్ లాయరు. పొట్టిగా ఉండి, నెమ్మదిగా మాట్లాడే ఆయన విశేషంగా న్యాయశాస్త్రజ్ఞానం కలవాడు కాదు. పెద్ద తెలివిగల వాడంతకంటె కాదు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంటుగా జడ్జీలతో పరిచయం పెంచుకునే వాడు. వీలున్నప్పుడల్లా జడ్జీ గారింటికి వెళుతూ ఉండేవాడు. జడ్జీలను బట్టి పద్ధతులు మారుస్తుండేవాడు. కోర్టుల్లో నాటకీయంగా వాదించేవాడు. పడికట్టు రాళ్ళ లాంటి మాటలు బట్టీ పట్టి కర్ణపేయంగా వాదించుతూ, అవసరమయినప్పుడు గొంతు హెచ్చించుతూ, తగ్గిస్తూ, సందర్భానుసారంగా బల్ల గుద్దుతూ, ఒకేసారి కంట నీరు పెడుతూ జడ్జీగారిని ఇంప్రెస్ చేయటానికి ప్రయత్నం చేస్తూ ఉండేవాడు. అపారమయిన అనుభవం, పుష్కలంగా ఉన్న కామన్‌సెన్సు వలన ఆయన తిమ్మిని బమ్మిని చేసి కేసు గెలిపించగలడని ప్రజలలో వాడుక ఏర్పడ్డది.

ఎప్పుడూ ప్రిలిమినరీ వర్కు అంతా జూనియర్లకు వదలిపెడుతూ, ఫైనల్ హియరింగ్ అప్పుడు మటుకు కోర్టుకు వచ్చి వాదించేవాడు. నాకు మొదటి కోర్టు వర్కు అప్పజెప్పుతూ జడ్జీగారిని ఎలా ఆకట్టుకోవాలో ఏమో వివరంగా చెప్పాడు. ఇలాంటివే ఎన్నో చెప్పాడు.

''మోస్ట్ రెవర్డ్ యువర్ ఆనర్'' అని సంబోధించమని చెప్పాడు. ఇలాంటివి ఏవీ లేకుండానే మామూలుగా నా ఆర్గ్యుమెంటు చెప్పాను. నేను చెప్పినదంతా బహు శ్రద్ధగా విన్నారు జడ్జీగారు. కోర్టు సెషన్ అవగానే ప్యూన్ వచ్చాడు జడ్జీగారు ఛేంబరులోకి రమ్మంటున్నారని.

లోపలకు వెళ్ళిన నాకు జడ్జీగారు క్లుప్తంగా ''కంగ్రాచ్యులేషన్స్'' చెప్పారు.

''థాంక్స్'' చెప్పి తిరిగి వచ్చిన నన్ను సీనియర్ లాయర్స్ కూడా అభినందించారు. కూర్మావతారం గారు మాత్రం ముఖం మాడ్చుకుని ఉన్నారు, ఆఫీసుకు వెళ్ళేసరికి. నా కంటె ముందే వార్తలు ఆయనకు చేరినవి కాబోలు! ఆ రోజంతా ముభావంగా ఉన్నారు కూర్మావతారంగారు. అడిగిన ప్రశ్నలకు ముక్తసరిగా సమాధానాలు చెప్పారు.

''అబ్బాయిగారు బాగా వాదించారు'' అని అంటున్న పార్టీ వంక అప్రసన్నంగా చూశారు.

మొత్తానికి నే నంటే మంచి అభిప్రాయం ఆయనకు కలగలేదు. పైగా ఇతర జూనియర్ల లాగా నేను ఆయనను పొగడకపోవడం కూడా ఒక కోప కారణమైంది. అవకాశం ఇస్తే నన్ను మించి పోతాడనే భయం ఒకటి తోడయినట్లు ఉంది. అప్పటి నుంచి చిన్నదానికి, పెద్దదానికి నన్ను వెంటాడి వేధించి. బాధ పెట్టడం మొదలెట్టాడు.

కారణ మేదైతేనేమి, కొంతకాలానికి నేను సొంత ప్రాక్టీసు మొదలెట్టాను. కూర్మావతారంగారు వెంటనే పెద్ద ఎత్తున ప్రచారం మొదలెట్టారు. నా వంటి అహంకారి, పదరుబోతు మరొకరు ఉండరని, నే నంటే జడ్జీ గారికి కూడా గిట్టదని, ఇంకా ఇంకా ఇలాంటివే ఏమేమో చెప్పటం మొదలెట్టాడు.

కాని ఎందుకనో ఆయన ప్రచారం చేసిన కొద్దీ నాకు ప్రాక్టీసు ఇబ్బడి ముబ్బడిగా వచ్చింది. జడ్జీ లెవరూ నా మీద కోపం చూపలేదు. పైగా ఎంతో గౌరవంగా చూసేవారు. సీనియర్ లాయర్లు అందరూ అభిమానించే వారు.

మరు సంవత్సరం బార్ కౌన్సిల్ ఎలక్షన్‌లలో సీనియర్ల ప్రోద్బలంతో ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసి కూర్మావతారం గారిని చిత్తుగా ఓడించాను.

దీనితో కోపం నషాళాని కంటి కూర్మావతారం గారు నన్ను మరీ దుయ్యబట్టసాగారు. పయోముఖ


చాకబారు బ్రాండుకు వెళ్ళకండి

అత్యుత్తమ నాణ్యతను పొందండి

ఎలక్ట్రానిక్స్‌లో అద్భుతం




ఫిజి నేషనల్ ఆల్‌వరల్ ట్రాన్సిస్టర్. ''మ్యాజిక్‌లైట్ మోడల్ ఎల్—82తో టూ ఇన్ ఒన్ టైపు'' అమ్మకం వన్ను, ఉచిత బంగారం చేతి గడియారం గొలుసు పోస్టేజి మరియు 2 సంవత్సరాల గ్యారంటీతోపాటు రూ. 165/—లోకు అమ్మకం ధరకు. మీ స్వంతం కాగలదు. 30 రోజుల్లోపల ఆమోదించ బడకపోతే పైకం వాపసు చేయబడుతుంది.

**H. M. TRADINGS (W-6)**
**Nirmalpuri, Delhi-110024.**

అందం ఆకర్షణ సంతోషానికి

అంబడిపూడి

సింగారం (బ్యూటీబుక్)

జుత్తుపెంచుకోటానికి. రాలకుండా నిగనిగలాడుతూ ఉండడానికి. ఏరకం. మొహానికి ఎటువంటిమేకప్పు-చేసుకోవాలి? కళ్ళు.పెదిమలు. గొంతు.చేతులు.కడుపు.కాళ్ళు.గోళ్ళు. చర్మసౌందర్యం: చిట్కాలు, మొటిమలు. పొక్కులు, చారలు.ముడతలు. రాకుండా ఏం చేయాలి? నిత్యకళ్యాణిలా, పెళ్ళికూతురిలా, రోజూ వుండడానికి అందానికి మెరుగులుపెట్టుకోడానికి, ప్రఖ్యాతసినిమాతారలు. హేమమాలిని. జీనత్అమన్. షానజ్‌హుసేన్ చెప్పిన రహస్యాలు. ఇంట్లోనే అందానికి మెరుగులుదిద్దే 101 మిత్రమాలు ఎలా చేసుకోవాలి పూర్తిమేకప్పువివరణ. మగాళ్ళకు కూడా సూచనలు.వెల. 10/-రూ

పురుషుని ఆకర్షించడమెలా?

పోట్లాడే భర్త, నిర్లక్ష్యంచేసే ప్రియుడు. స్త్రీ నుంచిపురుషుడు కోరేదేమిటి? స్త్రీగా ఇంటా.బయటా. పడకగదిలో ఎప్పుడు ఎలాప్రవర్తించాలి? ఆకర్షణ నిలబెట్టుకోడమెలా? ఈనాటి వధువు తెలుసుకోవలసిన, అనేక విషయాలు. కవ్వించి. రెచ్చగొట్టి, కోర్కెలు తీర్చుకొని పురుషుని — గుప్పెట్లో పెట్టుకోడమెలా? ప్రేమాభిమానాలు పొందడమెలా? సంతోషంగా సంసారం చేయడమెలా? లక్షలాది స్త్రీల కోరికపై భార్యలతో బాధపడుతున్న మగాళ్ళు యీ పుస్తకం కొని చదివించండి..మార్పు గమనించండి.. వెల రూ॥ 10/- ముందుగాడబ్బుపంపాలి. విపిపి. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు
విజయవాడ-3.

విషకుంభం, గోముఖవ్యాఘ్రం, గురువుకు పంగ నామం పెట్టే రకం అని ఆయన తిట్లే దీవెనలా, శాపనార్థాలే వరాలయినవి నా పాలిట.

పేరుకు, పేరు డబ్బుకు డబ్బుకుప్పలు తిప్పలుగా వచ్చాయి. పేదలను అభిమానంలో చూసే నాకు పీడిత జనాళిలో ఇమేజి పెరిగింది.

అనుకోకుండా వచ్చిన మున్సిపల్ ఎలక్షన్‌లో నన్ను ఛైర్మన్ కాండిడేట్‌గా ఉండమని ప్రజలు వచ్చి నచ్చె చెప్పటం మొదలెట్టారు. మొదట నందే హించాను. కాని రామయ్య తాత మాటలు చెవిలో రింగుమన్నది మరోసారి— "నెపోలియన్ అంతటి వాడినవాలి" అని.

ధైర్యం చేసి నే నుంటున్న వార్డులో అభ్యర్థిగా ఫారం దాఖలు చేశాను. అన్ని వార్డులలోనూ తగిన అభ్యర్థులనూ ఎంపిక చేసి నిలబెట్టారు. నాకు ఎదురుగా కాకలు తీరిన రాజకీయవేత్తలా, సంచుల కొద్దీ నల్లధనం, శకుని మామలాంటి కూర్మావతారం!

ఉత్సాహమే వూపిరిగా వార్డులన్నీ తిరిగాను. ప్రతివార్డులోనూ పబ్లిక్ మీటింగులు పెట్టాను. ప్లాట్‌ఫారం మీద నేను చేసిన ప్రతి ప్రసంగమూ. చిత్తశుద్ధితో హృదయం నుండి వచ్చినదే. నా ఉప న్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకొన్నవి. మాకు అవకాశం వస్తే ప్రజల కనీసావసరాలు తీరుస్తామని లోపరహితమయిన ప్రజా పరిపాలన ఏర్పాటు చేస్తామని నేను చెప్పిన మాటలు ప్రజలు విశ్వసించారు.

వ్యక్తిగతంగా నన్ను దుమ్మెత్తి పోసూ కూర్మావతారం ఆయన తరఫు బడా రాజకీయ నాయకులు చేసిన ప్రసంగాలు ప్రజలను ఆకట్టుకోలేక పోయాయి. ఆఖరురోజున డబ్బు మంచినీళ్ళుగా వాడారు కూర్మావతారం పార్టీ వాళ్ళు. బీదా బిక్కీ కాకుండా చదువుకున్నవాళ్ళు. డబ్బూ దర్పం ఉండి హోదాలో ఉన్నవాళ్ళు కూడా డబ్బు పుచ్చుకున్నారు.

విజయం మాదే నన్నారు కూర్మావతారంగారు. వోట్లు లెక్కపెట్టే రోజు వచ్చింది. గెలిచిన తరవాత విజయోత్సాహంతో వూరేగింపు జరప టానికి కావలసిన అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు ఆయన పార్టీ వాళ్ళు. అందంగా పూలతో అలంక రించిన పెద్ద వాసహా బాండుమేళం, బాణసంచా, వాళ్ళ పార్టీ జెండా చేతిలో ధరించి వందలాది కిరాయి వాలంటీర్లు, బారులు తీర్చిన కార్లు, ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచారు. రిజల్ట్సు తెలియగానే వూరేగింపు మొదలెట్టటానికి.

మా తరఫున తరలి వచ్చింది అశేష ప్రజానీకం. ఒక్క కారు కూడా రాలేదు. వోట్ల లెక్కింపు జరుగుతూ ఒకొక్క వార్డు రిజల్టు ప్రకటించుతున్న కొద్దీ కూర్మావతారంగారి ముఖంలో కళ తగ్గిపోసాగింది. బయట ఉంచిన టాక్సీలు, ట్రాక్టర్లు ఒక్కొక్కటిగా జారుకో సాగాయి. వారి పార్టీ తరఫున పెద్ద మెజారిటీతో గెలుస్తారనుకొన్న వాళ్ళలో చాలామంది వోడి పోయారు— ఛైర్మన్ కాండిడేట్‌తో సహా! మా పార్టీ వాళ్ళు అనుకున్న దానికన్నా ఎక్కువ వార్డులలు గెలిచారు.

కూర్మావతారం గారు రిజల్ట్సు అన్నీ ప్రకటించేదాకా ఉండకుండా వెళ్ళిపోయారు! ఆర్భాటంగా వూరేగింపు చేయాలన్న వారిని వారించి మామూలుగా ఇంటికి వెళ్ళిపోయాను.

పాముకు తలకాయ చితికిపోయిన తరవాత తోకలో ప్రాణం ఉన్నట్లు ఎలక్షన్‌లో వోడిపోయిన కూర్మావతారంగారు పట్టువదలకుండా మా పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్స్‌ను ఏదో విధంగా ప్రలోభపెట్టి తమ పార్టీలో చేర్చటానికి సకల శక్తి యుక్తులూ ధార పోయసాగారు. ప్రజాభిప్రాయం ఏమిటో ప్రజల అభిమానం ఎటు వేపు ఉన్నదో తెలుసుకొన్న కౌన్సిలర్లు ఏ విధంగానూ లొంగలేదు. డబ్బుకు ఆశకు పదవీ వ్యామోహానికి కూడా. ప్రతి వారికి కోరిన డబ్బో ఏదో ఒక పదవీ ఆశ చూపాడని తెలిసింది!

ఛైర్మన్ ఎలెక్షన్ ఏకగ్రీవంగా జరిగితే పాతిక వేలు ప్రభుత్వం నుండి వస్తుందని నా మీద పోటీగా తన పార్టీ మనిషిని నిలబెట్టారు.

కానీ పరిణతి చెందని వోటర్లు, పదవీ వ్యామోహ పీడితులైన రాజకీయ నాయకులు ఉన్నంతకాలం ప్రజాస్వామ్య భవిష్యత్తు నిరాశ జనకంగానే ఉంటుందని అర్థమయింది నాకు త్వరలోనే. ఛైర్మన్ ఎలక్షనుకు నన్నే ఏకగ్రీవంగా ఎన్నుకున్న మా పార్టీవాళ్ళు వైస్—ఛైర్మన్ పదవి వచ్చేసరికి నా కంటే నాకని కదర్లాట మొదలెట్టారు! ఇలా అయితే కుదరదని మా పార్టీ కౌన్సిలర్లు మీటింగ్ పెట్టి, అందులో వైస్—ఛైర్మన్ పదవికి ఎవరికి ఎక్కువ బలం ఉందని నిరూపించుకో గలిగితే వారిని ఆ పదవికి ఎంపిక చేస్తే బాగుంటుందని తోచి అలా చేశాను. కాని వైస్ ఛైర్మన్ ఎలక్షన్ అవగానే వోడిపోయిన సుబ్బారావు తన అనుచరులతో కలిసి వెళ్ళి కూర్మావతారం పార్టీలో చేరాడు!

అక్కడినుండి ఉద్యోగా లిప్పించమని, ఇతర త్రాను సిఫారసు తీసుకొని వచ్చి వారు చెప్పినట్లు నేను విననప్పుడూ, చెప్పిన పని చేయలేనప్పుడూ ఒక్కొక్కరే జారుకుంటూ వచ్చారు మా పార్టీ కౌన్సిలర్లు. చివరకు ఒకే ఒక వోటు మెజారిటీ మిగిలింది. నారాయణసింగ్ పుణ్యమా అని నే దది కూడా పోబోతున్నది.

ఈ రాజకీయాలలో ఎందుకు దిగానా అని బాధ కలగసాగింది నా మనసులో. ఆత్మావలోకనం చేసుకుంటే నేను చేసిన తప్పేమిటి? పది మందికి మంచి చేయవలసిన పదవిలో ఉన్నప్పుడు ప్రలోభాలకు లొన్నై, సంకుచిత స్వార్థపరత్వానికి లొంగిపోవటం కన్నా ఆత్మగౌరవానికి భంగం లేకుండా రాజీనామా ఇచ్చి వెళ్ళిపోవటం మంచి దనుకున్నాను.

నేను కౌన్సిల్ హాలు దగ్గరకు వెళ్ళేసరికి జన సందోహం సందులేకుండా రోడ్లు, వరండాలు కిటకిట లాడ సాగింది. "రవిశంకర్ జిందాబాద్" అనే నినాదాలు క్రమంగా అధికం కాజొచ్చాయి. రాజీనామా చేద్దామని వచ్చిన నాకు ఇదేమీ అర్థం కాలేదు. గౌరవ పూర్వకంగా దారి ఇచ్చిన ప్రజల మధ్య నుంచి తల వంచుకొని నడిచి వెళ్ళాను కౌన్సిల్ హాలుకు.

మామూలుగా ఎజెండా ప్రకారం కార్యక్రమం సాగించాను. ఎందుకనో మా పార్టీ గుర్తుతో ఎన్నికై అవతలి పార్టీలో చేరిన కౌన్సిలర్లెవరూ మాట్లాడడం లేదు. బడ్జెట్ అయిటమ్ వచ్చింది. చర్చ జరిగాక వోటింగ్ పెట్టాను.

ఎంతో ఆశ్చర్యం కలిగించే విధంగా మా పార్టీ తరఫున గెలిచిన వారంతా—నారాయణసింగ్‌తో సహా బడ్జెట్ కనుకూలంగా వోటు వేశారు. నా జేబులో రాజీనామా పత్రం జేబులోనే ఉండిపోయింది.

మీటింగ్ అయ్యాక వెళ్ళి ఛైర్మన్ రూమ్‌లో కూర్చున్న నాకు విషయం వివరించాడు శేషగిరి.

మా పార్టీ గుర్తుతో ఎన్నికై అవతలి పక్షంలో చేరిన కౌన్సిలర్లందరినీ ఘెరావ్ చేసి రాజీనామా పత్రాలు రాయించుకున్న ప్రజల ధాటికి తట్టుకోలేక, తప్పుదారి పట్టిన మా పాత మిత్రులు—నారాయణసింగ్‌తో సహా సరైన దారికి వచ్చారు. బడ్జెట్ ప్రతిపాదన వీగిపోయి నేను రాజీనామా చేసిన పక్షంలో ప్రజాద్రోహు లందరి రాజీనామా పత్రాలు కూడా బయటకు వచ్చేవి. పదవి పోగొట్టుకొని, ప్రజాభిమానం పోగొట్టుకొని, భ్రష్టు లవటానికి సిద్ధంగా లేని పార్టీ ఫిరాయింపుదారులు ప్రజలిచ్చిన షాక్ ట్రీట్‌మెంటుతో దారికి వచ్చారు.

అయిదు సంవత్సరాల కాలం పూర్తయేవరకు మరల ఏ కౌన్సిలర్ నన్ను వేధించలేదు! *

